ఆలయ స్థలాన్ని అక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

రుద్రంగి, మార్చి 19: మండల కేంద్రం లోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ స్థలాన్ని అక్రమించిన వారిపై చర్యలు తీసు కోవాలని ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శం కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లా డారు. ఆలయ స్థలాన్ని అక్రమించిన వారిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశామ ని తెలిపారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ గంగారాం, ఆలయ కమిటీ సభ్యులున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ రౌతు మధు, S/o హనుమంతు, R/o. సుభాష్‌నగర్, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం, దీని యొక్క విస్తీర్ణం: 121 చ॥గజాలు, దీని యొక్క సర్వే నెంబరు. 103, తిప్పాపూర్ గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించి నారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-03-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. చెట్టుపల్లి @ జన్‌గంపెల్లి మౌనిక, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం, ప్లాట్ నెం. 4 లో భాగం, దీని యొక్క విస్తీర్ణం: 121 చ॥గ॥, దీని యొక్క సర్వే నెం. 192/A, 193 & 194/B, తిప్పాపూర్ గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించి నారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-03-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★KNR సుభాష్‌నగర్‌లోని పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (డిగ్రీ & కంప్యూటర్ నాలెడ్జ్), ఫార్మాసిస్ట్, డిఫార్మసీ/బీఫార్మసీ, నర్సింగ్ స్టాఫ్ (ANM/GNM) కావలెను. స్వయంగా సంప్రదించగలరు.
NTK-317415

CHANGE OF NAME

★I, SAMBHODHAN HANUMANTRAJ RAJAIAH, S/o. Rajaiah Bondaiah, R/o. 9-4-275/4/B/A/1, Srinagar Cly., Karimnagar, TS. Hence forth shall be known as SAMBHODHAN HANUMANTRAJ, S/o. Sambhodhan Rajaiah.
NT-328426

★I, SABERA, D/o. Shaik Hussain, R/o. 2-212, Anantharam , Jagityal, TS. Changed My Name as SYED SABERA BEGAM, W/o. Syed Alim Pasha.
NT-328426

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ప్రభుత్వం పంటలకు నష్టపరిహారం అందివ్వాలి
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ • జిల్లాలో దెబ్బతిన్న పంటల పరిశీలన

ఓబులాపూర్‌లో వరి పంటను పరిశీలిస్తున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్

సిరిసిల్ల రూరల్, మార్చి 19: అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్‌లో నష్టపోయిన వరి పంటలను మంగళవారం క్షేత్రస్థాయిలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా నష్టపోయిన రైతులతో మాట్లాడి, ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తక్షణమే క్షేత్రస్థాయిలో పంటలను సర్వేచేసి, నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్ గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, బీఆర్ఎస్‌వీ రాష్ట్రనేత జక్కుల నాగరాజు యాదవ్, రైతులు, నాయకులు ఉన్నారు.

దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారమివ్వాలి

అకాల వర్షంతో వరి పంటలు తీవ్రంగా నష్టపోయాయని, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సిరిసిల్ల, నేరెళ్ల సింగిల్ విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి, ఓబులాపూర్, రాళ్లపేట గ్రామాల్లో అకాల వర్షంతో నష్టపోయిన వరి పంటలను మంగళవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం పారదర్శకంగా నష్టపరిహారం అందించి, రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందివ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలను మాజీ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. వీరి వెంట పడిగెల రాజు, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణా రెడ్డి, బీఆర్ఎస్ నేతలు, రైతులు ఉన్నారు.

పంటల పరిశీలన

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు, సర్దాపూర్ తదితర ప్రాంతాల్లో అకాల వర్షంతో నష్టపోయిన పంటలను పెద్దూరు సింగిల్ విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్ వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నష్టపోయిన పంటలకు పరిహారం అందివ్వాలని కోరారు. ఆయన వెంట వైస్ చైర్మన్ నారాయణ, డైరెక్టర్లు బాలరాజు, రైతులు శ్రీను, నర్సయ్య, అనిల్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

మండెపల్లిలో పంటలను పరిశీలిస్తున్న సింగిల్ విండో చైర్మన్లు, బీఆర్ఎస్ నేతలు

పెద్దూరులో పంటలను పరిశీలిస్తున్న ఏవో, సింగిల్ విండో చైర్మన్ కిషన్ యాదవ్

పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమలు

- ఆరు ప్రాంతాల్లో సరిహద్దు చెక్ పోస్టుల ఏర్పాటు • ఎస్పీ అఖిల్ మహాజన్

పోలీసు జాగిలంను అభినందిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల రూరల్/తెలంగాణ చౌక్ మార్చి 19: జిల్లా సరిహద్దుల్లో ఆరు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని, పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమలుకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లాలోని తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల శివారులో, గంభీరావుపేట మండలంలో పెద్దమ్మ చెక్ పోస్ట్, ముస్తాబాద్ మండలంలో వెంకట్రావు పల్లెలో వేములవాడ రూరల్ పరిధిలో ఫాజుల్‌నగర్, బోయినపల్లి పరిధిలో కొదురుపాక, రుద్రంగి పరిధిలో మానాల క్రాస్ రోడ్‌లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా చెక్ పోస్టులను ఆయన సందర్శించి, వాహనాలు తనిఖీ చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి మద్యం, డబ్బు సరఫరా కాకుండా జిల్లాలో పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల నియామావళికి ప్రజలు సహకరించాలని కోరారు.

జాగిలం షాడో రెడీ

పేలుడు పదార్థాలు కనుగొనడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన షాడో (పోలీసు జాగిలం) పోలీసుశాఖలో సేవలకు రావడం సంతోషకరమని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఎనిమిది నెలలపాటు ఐఐటీఏ మొయినాబాద్‌లో బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న షాడో జాగిలంను జిల్లా కేటాయించారు. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో జాగిలంతోపాటు హ్యాండ్లర్ ఏఆర్ కానిస్టేబుల్ కిరణ్‌యాదవ్, ఇతర డాగ్ స్క్వాడ్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ అఖిల్ మహాజన్ పలు సూచనలు చేశారు. జిల్లా పోలీసు శాఖలో ఆరు పోలీస్ జాగిలాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐలు యాదగిరి, మధూకర్, సిబ్బంది ఉన్నారు.

క్షుణ్ణంగా తనిఖీ చేయాలి : డీఎస్పీ

రుద్రంగి, మార్చి 19: సరిహద్దు చెక్‌పోస్టు వద్ద అప్రత్తమత్తంగా ఉంటూ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని డీఎస్పీ నాగేందాచారి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మంగళవారం డీఎస్పీ నాగేంద్రాచారి రుద్రంగి చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీ, రిజిస్టర్ పరిశీలించడంతో పాటు పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ తీరును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనిఖీ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతోపాటు వాహనాలు తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, చెక్‌పోస్టు సిబ్బందితోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చిరుధాన్యాల వంటకాలపై అవగాహన

వేములవాడ రూరల్: పోషణ పక్వాడలో పాల్గొన్న జిల్లా సంక్షేమాధికారి

వేములవాడ రూరల్, మార్చి 19: వేములవాడ రూరల్ మండలం తుర్కాశినగర్ లోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడలో భాగంగా చిరుధాన్యాల వంటకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం పేర్కొన్నారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. ఇక్కడ ఏసీడీపీవో సుచరిత, సూపర్ వైజర్ నిర్మలాదేవి, టీహబ్ రోజా, అంగన్వాడీ టీచర్లు పద్మ, ఏసుమణి పాల్గొన్నారు.

చేతుల శుభ్రతపై అవగాహన

కోనరావుపేట, మార్చి 19: మండలంలోని నిమ్మపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్‌లో భాగంగా పోషణ కార్యక్రమం నిర్వహించారు. ప్రీస్కూల్ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కిశోర బాలికలు ఎలాంటి ఆహారం తీసుకోవాలో వివరించారు. అనంతరం చిన్నారులకు భోజనానికి ముందు చేతులెలా కడుక్కోవాలో నేర్పించారు. సూపర్‌వైజర్ గంగాలక్ష్మీ, తదితరులు ఉన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

రుద్రంగి, మార్చి 19: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని అంగన్‌వాడీ సూపర్ వైజర్ మమత అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రుద్రంగి మండలం గైదిగుట్టతండా, దేగావత్‌తండా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు నీల, మంజులతోపాటు మహిళలు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఇద్దరు అరెస్టు

తెలంగాణ చౌక్, మార్చి 19: ఫేస్‌బుక్ ద్వారా పరిచయం అయిన వ్యక్తిని నమ్మించి దొంగతనం చేసిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ రఘుపతి మంగళవారం పేర్కొన్నారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మల్కాజ్‌గిరి మండలం బొల్లారంకు చెందిన ముక్క శ్రీనివాస్ వేములవాడ మండలం చింతల్ ఠాణాకు చెందిన సూర దేవయ్యకు 15 రోజుల క్రితం ఫేస్‌బుక్‌లో పరిచయమయ్యాడు. శ్రీనివాస్‌ను సిరిసిల్లకు వస్తే దావత్ ఇస్తాను అని గత ఆదివారం రమ్మని నమ్మించి దేవయ్య వరుసకు సోదరుడయ్యే సూర సురేష్‌తో కలిసి సిరిసిల్లలోని మొదటి బైపాస్‌లో మద్యం తాగారు. అనంతరం నగదు, సెల్ ఫోన్‌ను బలవంతంగా ఎత్తుకుపోయినట్లు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. చంద్రంపేట ఎక్స్‌రోడ్ వద్ద నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి

ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దు

- జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి • విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి
- పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సెక్టార్, పోలీస్ అధికారులతో అవగాహన కార్యక్రమం

కలెక్టరేట్, మార్చి 19 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ కేటాయించిన విధులను అలసత్వం లేకుండా పూర్తి చేయాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం కలెక్టర్ అనురాగ్ జయంతి ఎస్పీ అఖిల్‌మహాజన్‌తో కలిసి రాబోయే ఎన్నికల నిర్వహణపై సెక్టార్ అధికారులు, పోలీసు అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సజావుగా నిర్వర్తించేందుకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని 547 పోలింగ్ కేంద్రాలకు 57 సెక్టార్ల పరిధిలో వస్తాయన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో సజావుగా పోలింగ్ జరిగేలా సెక్టార్ అధికారులు బాధ్యత వహించాలని సూచించారు. సెక్టార్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల రూట్లను ముందస్తుగా పోలీసు అధికారులతో కలిసి పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించడంలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమన్నారు. అర్హులను ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయడం నుంచి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మాక్‌పోల్ నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన, సకాలంలో పోలింగ్ రిపోర్ట్‌లో అందజేయాలన్నారు. పోలింగ్ సమయంలో ఈవీఎం యంత్రాలు మొరాయిస్తే వెంటనే అదనపు ఈవీఎం యంత్రం అందుబాటులో ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్క సెక్టార్ అధికారి పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈవీఎం యంత్రాల ప్రొటోకాల్ పాటించాలన్నారు. ఈవీఎం యంత్రాలను ప్రభుత్వ వాహనాల్లో మాత్రమే తరలించాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలపై తప్పనిసరిగా స్టిక్కర్లు ఉండాలని సూచించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వర్తించే సమయంలో నియమ నిబంధనలపై అధికారులకు అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల తనిఖీల్లో ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించవద్దని సూచించారు. గత ఎన్నికల సందర్భంగా అధికంగా ఇబ్బందులు వచ్చిన ప్రాంతాలను, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల కింద పరిగణించి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు భీమ్యానాయక్, పూజారి గౌతమి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

27నుంచి శివకల్యాణ మహోత్సవాలు

- 30న రథోత్సవం
- వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం
- రాజన్న ఆలయ ఈవో కృష్ణప్రసాద్

వేములవాడ టౌన్, మార్చి 19: వేములవాడ రాజన్న ఆలయంలో ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకు ఐదు రోజులపాటు శివకల్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కృష్ణ సాద్ మంగళవారం వెల్లడించారు. 23న ఆలయ ప్రాంగణంలో కామదహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. అలాగే 28న ఉదయం 10.50 నుంచి మధ్యాహ్నం 12.55 గంటల వరకు శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహిస్తామని చెప్పారు. 30న సాయంత్రం రథోత్సవం ఉంటుందని, శివకల్యాణోత్సవాల సందర్భంగా ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు వెల్లడించారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

- తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస
- సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పడిగెల మానస

సిరిసిల్ల రూరల్, మార్చి 19: తంగళ్లపల్లి మండలాభివృద్ధే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస కోరారు. ఈమేరకు మంగళవారం తంగళ్లపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలోని 30 గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా, మిషన్ భగీరథ నీటి సరఫరాను సక్రమంగా చేయాలన్నారు. విద్యుత్ సమస్యలతోపాటు రేషన్ కార్డులు, ఈజీఎస్ పనులు తదితర అంశాలపై చర్చించామన్నారు. గొర్రెల పంపిణీ పథకంలో డబ్బులు చెల్లించిన వారికి తిరిగి డబ్బులు వచ్చే లా చూడాలని సూచించారు. గ్రామాలకు పూర్తిస్థాయిలో ఆర్టీసీ బస్సులు నడిపేలా చూడాలని పేర్కొన్నారు. అంతకుముందు తహసీల్దార్ వెంకటలక్ష్మీ మాట్లాడుతూ, బోర్లు వేసుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని, వాల్టా చట్టం ప్రకారం అనుమతి ఇస్తామన్నారు. రేషన్ కార్డుల్లో పేర్ల నమోదుకు అవకాశం ఉందని, కొత్త రేషన్ కార్డులు వచ్చే వరకు రేషన్ కార్డులోని పేర్లను తొలగించుకోవద్దని సూచించారు. అనంతరం ఎజెండాలోని అంశాలకు సర్వసభ్య సమావేశంలో ఆమోదం తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో జోగం రాజు,వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ఎంపీటీసీలు ములిగి దుర్గాప్రసాద్, కర్కబోయిన కుంటయ్య, బైరినేని రాము, రాగుల రాజిరెడ్డి, మీసాల కళ, నలువాల రేణు, సిలువేరి ప్రసూన, గుగ్గిల్ల లావణ్య, అధికారులు, ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేతన్నను ఆదుకోవాలి

రాజన్న సిరిసిల్ల, మార్చి 19 (నమస్తే తెలంగాణ): వస్త్ర పరిశ్రమ బంద్‌తో ఉపాధి కోల్పోయిన నేతన్నను ఆదుకోవాలని, ఒక్కో కార్మికుడికి ₹10వేల చొప్పున సాయం అందించాలని ప్రభుత్వాన్ని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే వస్త్ర ఆర్డర్లు, పెండింగ్ బకాయిలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం సిరిసిల్లలోని నేతన్న విగ్రహానికి సీఐటీయూ ఆధ్వర్యంలో అనుబంధ సంస్థ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పవర్‌లూం వర్కర్స్‌యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లాడుతూ, వస్త్ర పరిశ్రమకు సుమారు ₹290కోట్ల బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక పోవడం, మళ్లీ బతుకమ్మ చీరలు ఆర్డర్లు ఇవ్వక పోవడం వల్ల సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లిందని వాపోయారు. బకాయిలు రాక మరమగ్గాలు బంద్ పెట్టడంతో దాదాపు 20వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. పనిలేక కార్మికుల కుటుంబాలు పస్తులుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వంపై కార్మికులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన పదిశాతం యారన్ సబ్సిడీ ఇవ్వాలని కోరారు. వర్కర్‌టూ ఓనర్ పథకాన్ని పూర్తి చేసి కార్మికులకు శాశ్వత ప్రయోజనం చేకూర్చాలన్నారు. ఇక్కడ నాయకులు గుండు రమేశ్, సబ్బని చంద్రకాంత్, మోర తిరుపతి, రామచంద్రం కార్యకర్తలు పాల్గొన్నారు.


నేతన్న విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న సీఐటీయూ నేతలు

బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

చందుర్తి,మార్చి 19: బండపలిలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 20 నుంచి 25 వరకు ఆలయంలో అధ్యయన బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. 20 నుంచి 25 వరకు శ్రీల క్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నమ్మాళ్వార్ అధ్యయన ఉత్సవాలు శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభులు కోరారు. శనివారం ఉదయం శ్రీవారి కల్యాణం, సోమవారం శ్రీవారి రథోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

నాగుపాము హల్‌చల్

- ఆరడుగుల పామును పట్టి ఊరు బయట వదిలిన వైనం

వేములవాడ, మార్చి 19: వేములవాడ పట్టణంలోని ఓ కిరాణం దుకాణంలో మంగళవారం నాగుపాము హల్‌చల్ చేసింది. మల్లేశం ఇడ్లీ సెంటర్ ఎదురుగా గల శివశక్తి సాయి అనే కిరాణం దుకాణంలోకి దూరింది. వెంటనే సదరు షాపు యజమాని బాబు అనే పాములు పట్టే వ్యక్తిని ఆశ్రయించాడు. అతడు పామును చాకచక్యంగా పట్టుకొని ఊరి బయట వదిలిపెట్టాడు. సుమారు ఆరు అడుగుల పొడవు ఉండడంతో ఈ నాగుపామును చూసేందుకు చుట్టుపక్కల ప్రజలు షాపునకు తరలివచ్చారు.

కిరాణా దుకాణంలో భారీ నాగుపామును పట్టుకున్న బాబు

సజావుగా పదో తరగతి పరీక్షలు

సిరిసిల్ల :పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, డీఈవో రమేశ్

తెలంగాణ చౌక్, మార్చి 19 : పదో తరగతి పరీక్షలు జిల్లాలో సజావుగా సాగుతున్నాయి. సిరిసిల్ల గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, భీమ్యానాయక్ వేర్వేరుగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు. ఇక్కడ జిల్లా విద్యాశాఖాధికారి రమేశ్ తదితరులు ఉన్నారు.

రామకృష్ణ మోటివేషన్ శిక్షణ పూర్తి

సర్టిఫికెట్ అందుకుంటున్న గంగాధర రామకృష్ణ

సిరిసిల్ల రూరల్, మార్చి 19: సిరిసిల్లలోని 17వ పోలీస్ బెటాలియన్‌లో సబ్ జూనియర్‌గా విధులు నిర్వర్తిస్తున్న గంగాధర రామకృష్ణ మోటివేషనల్ స్పీకర్‌గా శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఇంపా